క్లుప్తంగా

పాతపాటేశ్వరి ఆలయంలో పేదలకు అన్నదానం



గురజాల: దాతల సహకారం మరువలేనిదని స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాథం అన్నారు. స్థానిక పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం నిరుపేదలు, యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందోలు రాంబాబు, కుమారి, సత్యప్రియలు అన్నదాన కార్యక్రమంకు సహకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండి రవికుమార్, గుండా సైదారావు, రావూరి సతీష్, కనకం హనుమంతరావు తదితరులున్నారు.

నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ అందజేత



దాచేపల్లి: ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్లు, క్యాలెండర్, పాకెట్ బుక్కులను మంగళవారం అందజేశారు. మండల వ్యాప్తంగా 41 మంది స్కూల్ అసిస్టెంట్లు, నలుగురు ఎస్జీటీలు, మరో ప్రధానోపాధ్యాయుడికి ఈ సర్వీస్ రిజిస్టర్లు, క్యాలెండర్లను ఎంఈవో పినాకపాణి చేతుల మీదుగా అందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఎంఈవో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు సోము వెంకటరమణ, ఏసురత్నం, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లోక్ అదాలత్‌కు 35 అర్జీలు



మాచర్ల: విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు మాచర్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో విజయవాడ సీజీఆర్ఎఫ్, ఏపీసీపీడీసీఎల్ చైర్ పర్సన్ ఎస్.విక్టర్ ఇమ్మాన్యియేల్ విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. 35 సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. ఎనిమిది సమస్యలను వెంటనే అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన 27 సమస్యలు విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, షిఫ్టింగ్స్ వంటివి ఉన్నాయని, వాటికి కూడా ఎస్టిమేషన్స్ వేసి డబ్బులు చెల్లించిన తర్వాత పని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సదస్సులో ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా పర్యవేక్షక అధికారి డాక్టర్ పి.విజయకుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సింగయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

మల్లవరంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

రెంటచింతల: మండలంలోని మల్లవరం గ్రామంలో ఇరువర్గాలు ఓ స్థలం విషయంలో ఘర్షణ పడగా ముగ్గురికి గాయాలయిన ఘటన మంగళవారం జరిగింది. గ్రామంలోని సర్పంచి మేకల బాలయ్య వర్గీయులకు, సకినాల లక్ష్మీనారాయణ వర్గీయులకు స్థలం విషయమై కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో బాలయ్య, లక్ష్మీనారాయణ, ఆంజనేయులుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ మేరకు ఇన్‌చార్జి ఎస్ఐ ఎల్.సుధీర్ కేసులను పరిశీలిస్తున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మాచర్ల: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అబ్దుల్ కలాం సేవాసమితి అధ్యక్షుడు షేక్ బాషావలి, రిటైర్డ్ డిప్యూటీ డీఈవో జి.రామకృష్ణారావు, విద్యా సంస్థల డైరెక్టర్ పఠాన్ నాగూర్‌వలి మంగళవారం తెలిపారు. బుధవారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులకు పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మాడభూషి సంపత్‌కుమార్, మద్రాస్ తెలుగు యూనివర్సిటీ అధిపతి, రూ.10 డాక్టర్ నూరి, విశ్వకవి జాషువా మనవడు గుర్రం సుశీల్ జాషువా, ప్రముఖ కవి కరిముల్లా, రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు బండారు దుర్గారావులకు అభినందించి పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు.

అక్కసుతోనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ

వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటి సంతకాల పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గురజాల: గత ప్రభుత్వంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారని ఆయనకు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే చంద్రబాబు నాయుడు వాటిని ప్రైవేట్‌కు అప్పగిస్తూ దుర్మార్గమైన నిర్ణయం తీసుకున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) అన్నారు. మండల పరిధిలోని తేలుకుట్ల, సమాధానంపేట, గొట్టిముక్కల గ్రామాలలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచనల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్రంలో మొత్తం 17 వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. కానీ నేడు చంద్రబాబు మాత్రం వాటిని ప్రైవేటీకరణ చేయాలనే దురుద్దేశంతో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దారుణమన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సిద్దాడపు గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు వి.అమరారెడ్డి, మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి, వేముల చలమయ్య, పరిమి శ్రీను, తేలుకుట్ల, సమాధానంపేట, గొట్టిముక్కల గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులున్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దారుణం

మాచర్ల రూరల్: పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలతో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే వాటిని చంద్రబాబు ప్రైవేటు పరం చేయాలని చూడటం దారుణమని వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి కోటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలన్నా ప్రభుత్వ తీరును నిరసిస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేసిన జగనన్న పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని వీటిని అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం కార్యదర్శి పోతిరెడ్డి పున్నరెడ్డి, సర్పంచి ఓరుగంటి జయప్రకాష్ రెడ్డి, మండల మేధావుల ఫోరం అధ్యక్షుడు ఓరుగంటి జయభారత్ రెడ్డి, నాయకులు దగ్గుల లకోష్మిరెడ్డి, అప్పిరెడ్డి, సాంబశివారెడ్డి, కొండలు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, బక్కయ్య, సుక్యానాయక్, అంజయ్య, రంగారావు, ఏలిష, మహేష్ పాల్గొన్నారు. జమ్మలమడక గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొండ శివలింగరాజు నేతృత్వంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు గొబ్బూరు అదయ్య, గోపాల్ రెడ్డి, ముక్క గురవయ్య, మల్లెల శీను, తదితరులు పాల్గొన్నారు. గన్నవరం గ్రామంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తాటిరెడ్డి బ్రహ్మారెడ్డి, కందుల జయరామిరెడ్డి, ఆరవల్లి ఏడుకొండలు, గుంటక శ్రీనివాస్ రెడ్డి, గట్ల రామకష్ణ, నాగిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజయపురిసౌత్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రైవేటీకరణ వద్దు.. ప్రభుత్వ పరమే ముద్దు

పిడుగురాళ్ల: వైద్య కళాశాలలు, వైద్యశాలల ప్రైవేటీకరణ వద్దు.. ప్రభుత్వ పరం ముద్దు అని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 24, 26, 27, 31 వార్డులలో మంగళవారం వైద్యశాల, కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు, వైద్యశాలలు నిర్మించారని, వాటిని నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దానిని అడ్డుకునేందుకే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కందులూరి శివయ్య, గుర్రం అప్పిరెడ్డి, షేక్ అబ్దుల్లా, 31వ వార్డు కన్వీనర్ సయ్యద్ అజీమ్, నాయకులు జానిబాబు, సుభానీ, షేక్ కరిముల్లా, మీరావలి, షేక్ నూరుల్లా, సయ్యద్ యాసిన్, ఎండీ అలీం, వెన్నా శ్రీనివాస రెడ్డి, ఏవీఎస్, ముక్కాల నిరంజన్, మరియదాసు, ఎండీ బాషా, వై.శివ, వడ్డెంగుండ సాంబయ్య, సాంబయ్య, బాషా, నెమలికంటి సైదులు, చల్లా అవులయ్య, చల్లా విజయ్, నరేంద్ర, రమేష్, దుర్గాప్రసాద్, బత్తుల శివ, బ్రహ్మం, బత్తుల నాగిరెడ్డి, సత్తూరు సీతరామిరెడ్డి, నేలపాటి ఇస్మాయిల్, నేలపాటి ఆనంద్‌బాబు, పోచంర్ల వంశీ, కొమ్ము మణేష్, బత్తుల దేవందయ్య, బత్తుల శేఖర్‌బాబు, కేతావత్తు సురేంద్ర, బత్తుల బాబు, బత్తుల మహేష్, బత్తుల దాసు, మోషే, ఫణితి సుధాకర్, షేక్ సైదా, షేక్ నబి, షేక్ సందాని తదితరులు పాల్గొన్నారు.



గన్నవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నేతలు

పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర

విజయపురిసౌత్: పేదలకు వైద్య విద్య అందకుండా చేయాలనే దుర్బుద్ధితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కుట్ర పన్నారని మాచర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బూడిద శ్రీనివాసరావు అన్నారు. విజయపురిసౌత్‌లో మంగళవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో బూడిద శ్రీను మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుందన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండానే ప్రజలను వంచిస్తోందన్నారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి, జిల్లా మహిళా విభాగం సభ్యులు లాకా వెంకటరమణ, అనుబంధ విభాగాల అధ్యక్షులు భీర్నీడి రమేష్, సంతవరపు లక్ష్మీనారాయణ, ఏరువ రామకృష్ణారెడ్డి, నాయకులు వంకాయలపాటి రామదాసు, ఎస్కే మస్తాన్, అరవపల్లి సునీల్, ఇస్మాయిల్, మైలపల్లి జగన్నాథ్, విద్యాసాగర్, సుమన్, కృష్ణ, నారాయణ, భవిరి ఫణికుమార్, బాబు, కారే ముసలయ్య, మల్లె శ్రీను, సంపత్, శ్రీనునాయక్, చైతన్య, హసన్, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మాచర్ల మండలం నాగులవరం గ్రామంలో మంగళవారం మాచర్ల మండల బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు బూడిద సైదులు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొత్తపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నేతలు



పిడుగురాళ్లలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు పెడుతున్న స్థానికులు

వాడవాడలా సంతకాల సేకరణ

పిడుగురాళ్ల రూరల్: పేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించేందుకు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు చూస్తుందని మండల కన్వీనర్ చింత సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని జూలకల్లు, గుత్తికొండ గ్రామాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సొమ్మును, ప్రభుత్వ ఆస్తులను కొలగొట్టే విధంగా చంద్రబాబు నిర్ణయాలు ఉన్నాయని అన్నారు. దీనిలో భాగంగానే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి నాయకత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



జూలకల్లు గ్రామంలో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు

స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్న ప్రజలు

దాచేపల్లి: కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యం వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుందని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి పర్యవేక్షణలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. నగర పంచాయతీ పరిధిలోని 13, 14, 16, 17, 20 వార్డులు, మండలంలోని తక్కెళ్లపాడు, పెదగార్లపాడు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. చైర్మన్ సాంబయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎంపీపీ కందుల జాను మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్మించిందని, చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రేవేటీకరణ చేయటం దుర్మార్గం అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మూలగొండ ప్రకాష్ రెడ్డి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కష్ణ, షేక్ సుభాని, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయకుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు వందనపు వెంకటరామయ్య, వేల్పుల ధర్మదేవ్, సర్పంచ్ కర్పూరపు వెంకటకోటయ్య, ఎంపీటీసీ జంగిలి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ గూడూరి గోవర్ధన్ రావు, నాయకులు ముశ్యం వెంకటేశ్వర్లు, కన్వీనర్ మేడత నరసింహారావు, ముత్యం చెన్నారెడ్డి, పసుపులేటి నరసింహారావు, లింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాచకొండ కోటయ్య, పాశం వీరయ్య, గురవయ్య, సయ్యద్ జాను, రమణ, శివారెడ్డి, నరసింహారావు, కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, శివారెడ్డి, మరియదాసు, మల్లి, మేరిబాబు తదితరులు పాల్గొన్నారు.



తక్కెళ్లపాడులో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు



కంభంపాడు గ్రామంలో మంచినీటి ట్యాంకు వద్దనే నిలిచిన మురుగు నీరు

అధ్వానంగా పల్లెలు.. జ్వరాలతో ప్రజలు

- గ్రామాల్లో అధ్వానంగా పారిశుద్ధ్యం
- వైరల్ జ్వరాల బారిన పడుతున్న వైనం
- కార్యాలయానికే పరిమితమవుతున్న అధికారులు

మాచర్ల రూరల్: దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్న మహాత్ముని పలుకులు పాలనాధికారులు పూర్తిగా మరిచారు. పల్లెల్లో పారిశుద్ధ్య పనులను మెరుగుపర్చటంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రజలకు శాపంగా పరిణమించింది. మండలంలోని ఏ గ్రామంలో ఏ వీధిని చూసినా మురుగు నీరు పారుదల లేక అపరిశుభ్రంగా మారింది. దీంతో పల్లెల్లోని చిన్నా, పెద్ద తేడాలేకుండా రోగాల బారిన పడుతున్నారు. ప్రతి ఇంటికి ఒకరు జ్వరం, జలుబు, ఒంటి నొప్పులు వంటి లక్షణాలతో మంచాన పడుతున్నారు. రోగుల తాకిడితో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. అపరిశుభ్ర పరిసరాలతో పల్లెలు అధ్వానంగా తయారయ్యాయి.

నీటి ట్యాంకు వద్ద మురుగునీరు నిల్వ

గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్య పనులను మెరుగుపర్చాల్సిన పాలనాధికారులు గ్రామాల వైపు చూడటం మానేశారు. కేవలం పంచాయతీ కార్యాలయానికే పరిమితమయ్యారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో మురుగునీరు రోడ్లపై నిలిచిపోయి నెలలు గడుస్తున్నా, వాటిని పట్టించుకునే నాథుడే లేకపోవటంతో ఆ ప్రాంత ప్రజలు అంటురోగాలతో అల్లాడుతున్నారు. గ్రామాల్లో మురుగునీటి నిల్వతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీల మధ్య నీటి సరఫరా చేసే ట్యాంక్, బోరు వద్దనే రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండి కంపుకొడుతున్నా ఇంత వరకు పారిశుద్య పనులు చేపట్టకపోవటం వారి పనితీరు ఎలా ఉందో తెలుస్తుంది. కొత్తపల్లి, కొప్పునూరు, అలుగురాజుపల్లి, రాయవరం గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది.



కొప్పునూరు గ్రామంలో పాచి పట్టిన నీళ్ల ట్యాంకు

- కొప్పునూరు, అలుగురాజుపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయకపోవటంతో పాచిపట్టి దర్శనమిస్తున్నాయి. ఆ ట్యాంకులలోని నీటినే ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఓ పక్క ప్రజలు డయేరియా వంటి వ్యాధులతో మంచాన పడుతున్నా, అధికారులు మాత్రం మంచినీటిని అందించాలనే లక్ష్యాన్ని పూర్తిగా మరిచారు.

పేపర్ల పైనే లెక్కలు

గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించాల్సిన పాలనాధికారులు కార్యాలయానికి పరిమితమవుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అంటురోగాలతో ఇబ్బంది పడుతున్నా నివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు కేవలం పేపర్ల పైనే లెక్కలు వేస్తూ ఆర్థిక నిధులను ఖర్చు పెడుతున్నట్లు చూపిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కింది స్థాయి అధికారులు, స్థానిక అధికార పార్టీ నాయకులతో కలసి ఆర్థిక నిధులను పక్కదారి పట్టిస్తున్నారని, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి

ప్లాంట్ హెడ్ సుబ్బారావు



దాచేపల్లి: మెరుగైన ప్రపంచం కోసం నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని ప్లాంట్ హెడ్ సుబ్బారావు అన్నారు. మండలంలోని గామాలపాడు శివారులో ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ (సాగర్ గ్రూప్)లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో మెరుగైన ప్రపంచం కోసం ఉమ్మడి దృష్టి అనే థీమ్‌తో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం మంగళవారం జరిగింది. మెరుగైన ఉత్పత్తులను సాధించేలా కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ సుబ్బారావు మాట్లాడుతూ సురక్షితమైన, విశ్వసనీయమైన, మెరుగైన ఉత్పత్తుల కోసం ప్రమాణాల ప్రాముఖ్యత ఉండేలా పని చేయాలని చెప్పారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 14న ఐఈసీ, ఐఎస్‌వో, ఐటీయూ సభ్యుల కృషితో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రాముఖ్యత గురించి వినియోగదారులకు అవగాహన పెంచడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగులు, కార్మికులు సేఫ్టీ టీమ్, సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యుల సమ్మెకు ఉద్యోగుల సంఘీభావం

రెంటచింతల: ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 10 రోజులుగా పీహెచ్‌సీ వైద్యులు చేస్తున్న సమ్మెకు స్థానిక పీహెచ్‌సీ ఉద్యోగులు సంఘీభావంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.కోటేశ్వరరావు మాట్లాడుతూ వైద్యులు చేస్తున్న డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తీసుకునే సత్వర నిర్ణయాల వలన పేద ప్రజలకు గ్రామ స్థాయిలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నందున ప్రభుత్వం వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు రావాల్సిన సుమారు రూ.32 వేల కోట్ల బకాయిలు విడుదల, నూతన పీఆర్సీ కమిటీ ఏర్పాటు, జీవో 143 రద్దు వైద్యుల డిమాండ్లలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు ఏడీ శర్మ, ఎ.ఆంజనేయులు, ఆరోగ్య సిబ్బంది వెంకటరమణ, లక్ష్మి, సులోచన, మౌనిక, ఎల్‌టీ దుర్గారావు, ఎంఎల్‌హెచ్‌పీలు మనీష, మౌనిక, మేరీ, ప్రశాంతి, హెల్త్ అసిస్టెంట్ ఖాసింసా, ఎఫ్ఎన్‌వో పద్మ, ఎస్.బాల కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలు ధరించి పీహెచ్‌సీ వైద్యుల సమ్మెకు మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఐక్యంగా జీవించండి

రాజుపాలెం: గ్రామాల్లో అందరూ కలసిమెలసి జీవించాలని సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు గ్రామస్తులకు సూచించారు. మండలంలోని కోటనెమలిపురిలో సత్తెనపల్లి డీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు డీఎస్పీ, సత్తెనపల్లి రూరల్ సీఐ పి.కిరణ్ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, 70 మంది పోలీస్ సిబ్బందితో గ్రామానికి చేరుకుని జల్లెడ పట్టారు. గ్రామ రోడ్లలో కవాత్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు తిరుగుతుంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు. గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సీ కాలనీ సమీపంలోని బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ల విగ్రహాల వద్ద ఉన్న ఖాళీ స్థలం గూర్చి తహసీల్దార్ ఇరువర్గాలతో మాట్లాడతారని, అల్లర్లు సృష్టించుకోవద్దని, సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.



కోటనెమలిపురి గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ హనుమంతరావు

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

ముప్పాళ్ళ: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని రైతు సంఘం నేత గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ రైతులతో పాటే కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, రుణ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కె.నగేష్‌కు అందించారు. కౌలు రైతు సంఘం నాయకులు తొరటి అమరలింగేశ్వరరావు, పెద్దిరెడ్డి, మారూరి జగన్మోహనరెడ్డి, వెంకటేశ్వర్లు, జాన్‌పీరా, రైతులు పాల్గొన్నారు.



ముప్పాళ్ళ తహసీల్దార్‌కు వినతిపత్రం అంది స్తున్న కౌలు రైతు సంఘం నేత బాలకృష్ణ, తదితరులు